

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

30 అక్టోబర్ 2025 పేజీలు : 08

గురువారం


మన జాతి వైభవానికి

పెద్దల వారసత్వ పరంపరను కొనసాగించాలి



## ఆలయాలు మూలాధారాలు

నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు మూలాపేటలో వేంచేసియున్న శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన సందర్భంగా చిన్న జీయర్‌స్వామి మాట్లాడుతూ.. మన జాతి వైభవానికి ఆలయాలు మూలాధారాలు అని పురాతన ఆలయాల ప్రాచీన

మిగతా 02లో

- సుందరీకరణ పేరుతో ఆలయాల ప్రాచీనత దెబ్బతినకూడదు
- పునర్నిర్మాణంతో వేణుగోపాలస్వామి ఆలయ పూర్వవైభవం
- శ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్‌స్వామి అనుగ్రహ భాషణం
- దేవాదాయశాఖ మంత్రిగా ఆనం సంకల్పం గొప్పదని వ్యాఖ్య

మాలేపాటి కుటుంబాన్ని పరామర్శించిన

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ



కావలి, మేజర్‌న్యూస్ :

ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు మరణం తీవ్ర బాధాకరమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. నెల్లూరు జిల్లా దగదర్తిలోని మాలేపాటి స్వగృహానికి వెళ్ళి శాసనమండలి సభ్యులు బీద రవిచంద్రయాదవ్‌తో కలిసి బుధవారం సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు.

-మిగతా 2లో



05 పేజీలో

## పొట్టేపాళెం కలుజుపై తాత్కాలికంగా మరమ్మతు

పనులను పరిశీలించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి


శ్రద్ధాంజలి

మీ ఆప్యాయత, మీ నవ్వు, మీ జ్ఞాపకాలుఎప్పటికీ మా గుండెల్లో పదిలం...

రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, ఏపి ఆగ్రోస్ చైర్మన్

కీ॥ శే॥ మాలేపాటి సుబ్బానాయుడు గారి

మరియు

కీ॥ శే॥ మాలేపాటి భానుచందర్ గారి





పెద్దకర్మ

తేది 30-10-2025 గురువారం దగదర్తి గ్రామములోని మా స్వగృహము నందు జరుగును.

మీరు లేని లోటు మాకు తీరనిది..

మీ ఎప్పుడూ చిరునవ్వుతో మమ్మల్నందరిని

ప్రేమతో పలకరించే మీరు లేరని చింతిస్తున్నాము.

మీరు మా గుండెల్లో ఎప్పటికి చిరస్థాయిగా

నిలిచి ఉంటారు. మీ పవిత్ర ఆత్మలకు

శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ...

మీ...

మాలేపాటి రవీంద్రనాయుడు మాలేపాటి నరేష్ నాయుడు

మాలేపాటి సుధాకర్ నాయుడు మాలేపాటి లోకేష్ నాయుడు

మరియు కుటుంబసభ్యులు

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని ఘనంగా జరుపుకోవాలి

**వీఎస్‌యూ వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాసులు**




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలంటూ వీఎస్‌యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఈనెల 31వ తేదీ నెల్లూరు నగరంలో, అలాగే నవంబర్ 7వ తేదీ కావలిలో పాదయాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నెల్లూరు నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో బుధవారం మేర యువ భారత్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీఎస్‌యూ వైస్ ఛాన్సలర్ అల్లం శ్రీనివాసులు, రిజిస్ట్రార్ సునీత, జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి, జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్ డాక్టర్ అల్లం ఉదయ్ శంకర్, యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ వెంకట సుబ్బారెడ్డి, కమ్యూనికేషన్ అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 31వ తేదీ ఉదయం నెల్లూరు వీఆర్సీ వద్ద నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించనున్నామన్నారు. ఈ పాదయాత్రలో విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులు, యువజన సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులు అందరూ పాల్గొని ఐక్యతా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం రిజిస్ట్రార్ డాక్టర్ సునీత మాట్లాడుతూ.. పటేల్ త్యాగాలు, నాయకత్వం దేశ ఐక్యతకు పునాది వేశాయన్నారు. యువత ఆయన స్ఫూర్తిని అనుసరించాలన్నారు. వైస్ చాన్సలర్ మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా సూత్రాలను పాటించడం ద్వారా యువత దేశాభివృద్ధికి దోహదపడాలన్నారు. వీఎస్‌యూ తరఫున అన్ని కళాశాలల్లో పటేల్ జయంతిని ఘనంగా నిర్వహిస్తామని ప్రకటించారు.

## మాలేపాటి కుటుంబాన్ని పరామర్శించిన మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ



*(మొదటి పేజీ తరువాయి)*

మాలేపాటి సుబ్బానాయుడు, మాలేపాటి భానుచందర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాయపాటి శైలజ మాట్లాడుతూ.. అమరావతి రాజధాని పరిరక్షణ పాదయాత్ర ఉద్యమానికి మాలేపాటి కుటుంబ సభ్యులిచ్చిన మద్దతు మరువలేనిదన్నారు. మా పాదయాత్ర కష్టకాలంలో ఉన్నప్పుడు ఆదుకుని అండగా నిలిచిన మాలేపాటి సుబ్బానాయుడు సేవలు ఎనలేనివన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం క్రమశిక్షణతో పనిచేయడమేగాక కపటం లేని నాయకుడుగా మాలేపాటి సుబ్బానాయుడు గుర్తింపు పొందారన్నారు. యువనేత మాలేపాటి భానుచందర్ మరణించడం బాధాకరమన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని రాయపాటి శైలజ కోరారు.

# మన జాతి వైభవానికి ఆలయాలు మూలాధారాలు



*(మొదటి పేజీ తరువాయి)*

చరిత్రను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పరమహంస, పరివ్రాజకాచార్యులు శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్‌స్వామి అనుగ్రహ భాషణం చేశారు. బుధవారం ఉదయం నెల్లూరు మూలాపేటలోని శ్రీ రుక్మిణి సమేత వేణుగోపాలస్వామి ఆలయ శంకుస్థాపన మహోత్సవం శ్రీ చిన్నజీయరు స్వామి వారి స్వహస్తములతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. తొలుత హోమశాలలో ప్రత్యేక పూజల అనంతరం వేణుగోపాలస్వామి, ఉప ఆలయాల పునర్నిర్మాణానికి శంకుస్థాపన పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తజనాన్ని ఉద్దేశించి చిన్నజీయరు స్వామి అనుగ్రహభాషణం చేశారు. చిత్తశుద్ధి, మంచి సంకల్పం ఉంటే భగవంతుడు మన వెంట ఉంటాడు అనేందుకు ఈరోజు జరిగిన ఈ గొప్ప కార్యక్రమమే మంచి ఉదాహరణగా చిన్నజీయరు స్వామి ఉదహరించారు. ఒక పక్క భయంకరమైన తుపాను వల్ల ఈ కార్యక్రమంపై అనేక సందేహాలు వచ్చాయని, మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంకల్పం, భగవంతుడి కార్యక్రమం మంచిగా జరగాలనే అందరి తపన, చిత్తశుద్ధితోనే తుఫాన్ గండం తొలగి దిగ్విజయంగా కార్యక్రమాన్ని భగవంతుడు చేయించాడని చెప్పారు. చిత్తశుద్ధి, మంచి సంకల్పానికి అంత శక్తి ఉంటుందని భక్తులకు ఉపదేశించారు.

**తెలుగుజాతి చరిత్ర చాలా గొప్పది : చిన్నజీయరు స్వామి**

భారతదేశం మొత్తం మీద తెలుగువారికి ఉన్న చరిత్ర మరెవ్వరికీ లేదని చిన్నజీయరు స్వామి అన్నారు. ఆహారంలోనూ, విహారంలోనూ, వ్యవహారంలోనూ తెలుగువాడి చరిత్ర గొప్పదన్నారు. తమిళ నాడులోని శ్రీరంగం, మధురై పురాతన ఆలయాల్లో ఇప్పటికీ మన తెలుగులిపి కనిపిస్తుందన్నారు. మన చరిత్రను మనం సంరక్షించుకోవాలన్నారు. తెలుగువారి చరిత్రకు ఆలయాలే మూలాధారమన్నారు. ఆలయాల సుందరీకరణ తప్పు కాదని, అయితే ఆలయాల ప్రాచీనత దెబ్బతినకూడదన్నారు. ఆలయాల చరిత్ర కనుమరుగు కాకుండా ఆలయాల పునర్నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. ఎంతో గొప్ప ప్రాశస్త్యం గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయానికి గత పూర్వవైభవం తీసుకొచ్చేందుకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయశాఖ అధికారులు ఎంతో కృషి చేస్తున్నారని, భక్తులు కూడా ఈ మహత్కార్యంలో భాగస్వాములు కావాలని చిన్న జీయర్‌స్వామి పిలుపునిచ్చారు. ఐదు కుటుంబాల నుంచి వంశపారంపర్యంగా వస్తున్న ట్రస్టుబోర్డు సభ్యులు ఆలయ పవిత్రతను కాపాడాలనే సంకల్పంతో పెద్దల వారసత్వాన్ని కొనసాగించాలనే ఆలోచన చేయడం సంతోషకరమన్నారు. నెల్లూరు శాసనసభ్యులు దివంగత ఆనం వివేకానందరెడ్డి పెద్ద కుమారుడు ఆనం చెంచుసుబ్బారెడ్డి కూడా ట్రస్టుబోర్డులో సభ్యుడిగా చేరడంతో ట్రస్టు బోర్డుకు పరిపూర్ణత చేకూరిందన్నారు. ట్రస్టుబోర్డు సభ్యులు, అర్చకులు ఆలయ అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలన్నారు.


**రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ..**

రాష్ట్రంలో ఉన్న 27వేల ఆలయాల బాధ్యతను సీఎం చంద్రబాబు నాయుడు తనపై నమ్మకంతో అప్పగించారని, ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ఆలయాల అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు చెప్పారు. ఎంతో చరిత్ర, ప్రాశస్త్యం గల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో గతంలో వందలాది కల్యాణాలు జరిగేవని, భక్తులతో ఆలయం



కళకళలాడేదని మంత్రి గుర్తుచేశారు. అయితే కాలక్రమంగా ఆలయ శక్తి తగ్గడంతో చిన్నజీయరు స్వామి వారి సూచనల మేరకు ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. రాష్ట్రప్రభుత్వం 17 కోట్ల నిధులను మంజూరుచేసినట్లు చెప్పారు. ఆలయ పవిత్రత దెబ్బతినకుండా ఖర్చుకు వెనకాడకుండా ఆలయ గర్భాలయం, అంతరాలయం, రాజగోపురం, అన్వేటి మండపం నిర్మాణాలను రాతి కట్టడాలతోనే నిర్మిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా ఆలయాల పునర్నిర్మాణాలను రాతికట్టడాలతోనే నిర్మిస్తామని, ఇందుకు వేణుగోపాలస్వామి ఆలయం నుంచే శ్రీకారం చుడుతున్నట్లు మంత్రి చెప్పారు. వేణుగోపాలస్వామి ఆలయం నుంచే దళితుల ప్రవేశం జరిగిందన్న మంత్రి, ఆనాటి జ్ఞాపకాలను, ఆలయంలో ఉన్న పురాతన శిలాఫలకాలను సముచిత గౌరవంతో తిరిగి ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఐదుగురు సభ్యులతో ట్రస్టుబోర్డు ఉండాల్సి ఉండగా, ఒక స్థానంగా ఖాళీగా ఉండడంతో ఆనం వివేకానందరెడ్డి పెద్దకుమారుడు ఆనం చెంచుసుబ్బారెడ్డి ట్రస్ట్ సభ్యుడుగా నేడు ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించినట్లు మంత్రి చెప్పారు. ఆలయ నిర్మాణం పూర్తయిన వెంటనే మహాకుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను కూడా చిన్నజీయరు స్వామి వారి స్వహస్తములతో నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. తొలుత వేణుగోపాలస్వామి ఆలయ విశిష్టతపై రూపొందించిన పుస్తకాన్ని చిన్న జీయర్ స్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఉన్నతాధికారులు, ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.







# తుఫాన్ ప్రభావంతో ఆత్మకూరు అతలాకుతలం

● లోతట్టు ప్రాంతాలు జలమయం ● జనజీవనం అస్తవ్యస్తం ● అప్రమత్తంగా అధికారులు





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బంగాళాఖాతం లో ఏర్పడిన అల్ప పీడనం, మొంథో తుఫాన్ ప్రభావం, సోమశిల ప్రాజెక్ట్ నుండి నీటిని అధికంగా దిగువకు విడుదల చేయడం తదితరాలతో ఆత్మకూరు అతలాకుతలమైంది మంగళవారం వరకూ వర్షాలు ఎడతెరిపి లేకుండా కొనసాగాయి. బుధవారం వర్షం కురవలేదు కానీ వారం క్రితం ఏర్పడిన అల్పపీడనం, తాజాగా ఏర్పడిన మొంతో తుఫాన్ ప్రభావంతో భారీగా వర్షాలు కురవగా వాగులు, వంకలు, నదులు పొంగి ప్రవహిస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. పలు మార్గాల్లో రాకపోకలు స్థంభించాయి. ఈ వర్షాలకు తోడు సోమశిల ప్రాజెక్ట్ నుండి అధికంగా నీటిని విడుదల చేయడంతో పెన్నా నదీ పరీవాహక గ్రామాలు, లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. రోడ్లు, లోతట్టు ప్రాంతాలు జలమయం కావడం, చలిగాలులు అధికంగా ఉండడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. పలువురిని అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నిరంతరం అధికారులతో సమీక్షస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా తక్కువ ధరలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయిస్తున్నారు.స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని వారం రోజులుగా అప్రమత్తంగా ఉంటూ అన్ని మండలాల తహసీల్దార్లు, అధికారులను అప్రమత్తం చేశారు. నదీ పరీవాహక గ్రామాలు సందర్శిస్తున్నారు. ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయిస్తున్నారు. అన్నీ ముందస్తు జాగ్రత్తలు, చర్యలు చేపట్టారు. ఆత్మకూరు తహసీల్దార్ పి. పద్మజాకుమారి, మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్ లు తమ పరిధిలో లోతట్టు ప్రాంతాలు పరిశీలించి పలు చర్యలు చేపట్టారు. తెలుగుదేశం నాయకులు కూడా లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలు పరిశీలించి ప్రజలను పరామర్శించారు. తుఫాన్ ప్రభావం మరింత తీవ్రంగా ఉంటుందన్న హెచ్చరికలతో అధికారులు మరింత అప్రమత్తం అయ్యారు.వైద్య ఆరోగ్య శాఖా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా అవసరం అయిన మందులతో సిద్ధంగా ఉన్నారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా వర్షం లెక్కచేయకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఆర్డీవో భూమిరెడ్డి పావని కంటిమీద కునుకు లేకుండా అప్రమత్తంగా ఉంటూ అధికారులను అప్రమత్తం చేస్తూ, తీర గ్రామాలు, ప్రాంతాలు పర్యటిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు అమలుచేస్తూ, సురక్షిత ప్రాంతాలకు చేర్చిన వారి వసతులు పరిశీలిస్తున్నారు.వ్యవసాధికారులు పంటల నష్టాన్ని అంచనా వేస్తున్నారు. చెరువులన్నీ నిండి అలుగులు పారుతున్నాయి. వర్షం తగ్గుతుండడంతో క్రమేణా సాధారణ పరిస్థితి ఏర్పడగలదని సర్వత్రా భావిస్తున్నారు.

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పర్యటించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలం రుద్రకోట పంచాయతీ పరిధిలో గుమ్మడి మండల గ్రామంలో తుఫాను వలన అక్కడి వాక్కు భారీగా నీరు చేరడంతో గ్రామ లోని ప్రజలు రాకపోకలు నిలిచిపోయాయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అధికారులు పార్టీ నాయకులతో కలిసి వాగు వద్దకు చేరుకొని ట్రాక్టర్ నడుపుకుంటూ వాగు దాటి బైక్ మీద గ్రామంలోకి చేరుకున్నారు. అక్కడ ఇబ్బంది పడుతున్న ప్రజలను ధైర్యంగా ఉండండి, అవసరమైన సహాయ సహకారాలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు. యుద్ధ ప్రాతిపదికమైన వాగు వద్ద తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే అనేమడుగు పంచాయతీకి ఆకు తోట గిరిజన కాలనీ కూడా పర్యటించారు. ఇరిగేషన్ అధికారులు పార్టీ నాయకులతో కలిసి ఇస్తారంగా కురుస్తున్న వర్షాల వలన సమీపంలో ఉన్న మద్దురుపాడు టిట్కో నివాసాల్లోకి నీరు చేరి ఆ ప్రాంతాల ప్రజలు ల యొక్క ఇబ్బందులను తెలుసుకున్నారు. అలాగే ఆనిమడుగు చెరువు కలుజుమట్టం నీరు వెళ్లినప్పుడు కొంత నీరు టిడ్కో ఇళ్లలోకి వర్షపునీరు వెళుతున్నాయి అని పరిస్థితిని అధికారులు వివరించారు. ఆ ప్రాంతపు రైతులతో మాట్లాడి రైతుల అనుమతి తీసుకొని ఎగువ నుంచి వచ్చే వర్షపునీరు మరో ప్రాంతానికి మళ్ళించే ప్రయత్నం చేయాలని తెలిపారు. అనంతరం బాధితులకు భరోసా కల్పించారు. ఏ అవసరం వచ్చిన అధికారులు దగ్గర ఉండే అన్ని వస్తువులు కల్పిస్తారని, ఇక్కడ నివసిస్తున్న ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియా కార్డుల పంపిణీ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ ఐదవ సచివాలయ పరిధిలోని రైతులకు అవసరమైన యూరియా పంపిణీకి కార్డులను అందజేశారు. ఐదవ సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ ఏడిఏ వాసు ఏవో, తెలుగుదేశం మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డితో కలిసి రైతులకు ఏరియా కార్డులను అందజేసి యూరియా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన యూరియాను అందజేస్తున్నట్లు తెలిపారు ఒరిస్సాగు చేస్తున్న రైతులకు మూడు దఫాలుగా మూడు బస్తాలు ఎకరాకు అందజేస్తున్నామని తెలిపారు. అలాగే మెట్ట పంటలు సాగు చేసి రైతులకు ఎకరాకు ఒక బస్తా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని తమ పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండలంలోని రైతులందరికీ యూరియాను అందజేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతిగా వ్యవహరిస్తూ రైతన్నల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు అందుకే యూరియా కొరత లేకుండా రైతన్నలకు అందజేయాలని ఉద్దేశంతో ప్రతినిత్యం ప్రయత్నిస్తుందని తెలిపారు. అనంతరం కార్డులు పొందిన రైతులకు యూరియాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి గురజాల వాసు నాయుడు ఏగినేని శ్రీనివాసులు నాయుడు దుద్దుగుంట శ్రీనివాసులు రెడ్డి రైతులు కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ నివారణ దినోత్సవం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ నివారణ దినోత్సవం స్థానిక మాశిలమణి వైద్యశాల నందు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశాల వైద్యాధికారి విశ్రాంత డిఎం అండ్ హెచ్ఓ కే.మాశిలమణి మాట్లాడుతూ.. 50 సంవత్సరాలు దాటిన తర్వాత బ్రెయిన్ స్ట్రోక్ పక్షవాతం వస్తుందని ఊహించేవారు కానీ ప్రస్తుత యువకుల్లో కూడా ఆడ మగ తేడా లేకుండా బ్రెయిన్ స్ట్రోక్ వస్తుందని తెలిపారు. దీనికి కారణాలుగా పొగ తాగడం మద్యం సేవించడం బీపీ షుగర్ కొలెస్ట్రాల్ నిద్రలేమి పని ఒత్తిడి జంక్ ఫుడ్స్ నాన్ వెజ్ స్త్రీలలో ఓరల్ పిల్స్ వాడడం బ్రెయిన్ లో రక్తం గడ్డ కట్టడం రక్తనాళాలలో కొవ్వు పేరుకుపోవడం రక్తం సరఫరా నిలుచుకోవడం తదితర కారణాలవల్ల యువకుల్లో కూడా బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. పై లక్షణాలు ఉన్న వెంటనే వైద్య అధికారిని సంప్రదించి ఆయన సలహా మేరకు ఎమ్మారై సిటీ స్కాన్లు తదితర పరీక్షలు త్వరగా చేయించుకోవాలన్నారు దీనిని గోల్డెన్ హౌ ఆర్ అంటారన్నారు. వైద్యశాలలో త్రంబోసైటిఆసిస్ పరీక్షను నరాల సంబంధిత న్యూరో సర్జన్ పర్యవేక్షణలో చికిత్స తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, వైద్య సిబ్బంది మల్లికార్జున శాంతి, కీర్తి, సుజిత్, హెప్సిబా, కీర్తన ,షాలిని, విజయ్ ప్రేమలీల, తిరుమలేష్ తదితరులు ఉన్నారు.

# రైతులందరికీ సమానంగా యూరియా

▸ పీఏసీఎస్ చైర్మన్ రావూరు రాధాకృష్ణమ నాయుడు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో పీఏసీఎస్ చైర్మన్ రావూరు రాధాకృష్ణమ నాయుడు రైతులకు యూరియా, యూరియా కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా యూరియా అందజేస్తామని, రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రైతుల సమస్యల పరిష్కారంలో కృషి చేస్తున్నారని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్టం రెడ్డి రాధాకృష్ణ రెడ్డి, చల్లా నాగార్జున రెడ్డి, ఆస్తోటి నాగరాజు, మండల వ్యవసాయ అధికారి హరి కరుణాకర్ రెడ్డి, ఎంపీడీవో కల్పన తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను వేళ మానవత్వం చాటిన వీఎస్‌యూ వీసీ



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** తుఫాను కారణంగా చలి, వర్షాలతో వణుకుతున్న నిరాశ్రయులకు విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు అండగా నిలిచారు. మంగళవారం అర్ధరాత్రి నగర వీధుల్లో వున్న నిరాశ్రయులకు స్వయంగా దుప్పట్లు అందజేశారు. వీఎస్‌యూ ఎన్ఎస్ఎస్ సెల్, 'హెల్ప్ ది నీడీ' బృందం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఎన్ఎస్ఎస్ అవార్డు గ్రహీత చుక్కల పార్థసారథి, టెక్సాస్ (యూఎస్ఏ)కు చెందిన సంకూరి ప్రవీణ్ రామ్ ఆర్థిక సహకారంతో 100 దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యతో పాటు సేవా స్ఫూర్తి ఇదే వీఎస్‌యూ వైఖరి అని ఈ చర్య మరోసారి చాటిచెప్పింది.

# వరద బాధితులకు అండగా నిలిచిన మంత్రి నారాయణ

● అధికారులకు, టీడీపీ శ్రేణులకు మంత్రి నారాయణ ప్రశంసలు ● టెలికాన్ఫరెన్స్‌లో మంత్రికి అందుబాటులో ఉంటున్న అధికారులు, టీడీపీ శ్రేణులు ● నగర శివారు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించిన టీడీపీ శ్రేణులు ● గుడిసెల్లో నివసిస్తున్న వారికి తాత్కాలిక ఉపశమనం కింద సొంత నిధులతో టార్పాలిన్ పట్టలు పంపిణీ ● విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు అందుబాటులో ఉండేలా దిశా నిర్దేశం చేసిన మంత్రి నారాయణ





**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** తుఫాన్ విపత్కర పరిస్థితుల్లో ప్రజలను ఆదుకునేందుకు ఇటు అధికారులు, టీడీపీ శ్రేణులు చేసిన సేవలు అభినందనీయమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రశంసించారు. బుధవారం నెల్లూరు నగర శివారు ప్రాంతాల్లో గుడిసెల్లో నివాసం ఉంటున్న వారికి మంత్రి నారాయణ ఆదేశాల మేరకు మంత్రి సొంత నిధులతో టార్పాలిన్ పట్టలను టీడీపీ శ్రేణులు పంపిణీ చేశారు. అదేవిధంగా పునరావాస కేంద్రాల్లో ఉంటున్న వారికి ఉదయం టిఫిన్ మధ్యాహ్నం, సాయంత్రం భోజనం ఏర్పాట్లపై అధికారులతో టీడీపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో సమీక్షించారు. తుఫాన్ లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలను అన్ని విధాల ఆదుకోవాల్సిన బాధ్యత తమపై ఉందంటూ మంత్రి నారాయణ ఇచ్చిన ఆదేశాల మేరకు అధికారులు, టిడిపి శ్రేణులు క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటించి వానలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సహాయక చర్యలు చేపట్టారు. ఇబ్బందుల్లో ఉన్నవారికి భరోసా కల్పించారు. మొంథా తుఫాన్ తీరం దాటడంతో నగరంలో ప్రస్తుత పరిస్థితిని మంత్రికు అధికారులు, టీడీపీ శ్రేణులు తెలియజేస్తున్నారు. అమరావతిలోని ఆర్టీజీఎస్ నుంచి ఒక పక్క తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సమీక్షల్లో పాల్గొంటూ, మరో పక్క వరుస టెలికాన్ఫరెన్స్‌ల ద్వారా నెల్లూరు అధికారు లకు సూచనలు ఇస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు టిడిపి శ్రేణులను రంగంలోకి దింపారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సమన్వయంతో అధికారులు, టిడిపి శ్రేణులు చేసిన సేవలను మంత్రి అభినందించారు. తుఫాన్ తీరం దాటినప్పటికీ వాతావరణ శాఖ హెచ్చరికలతో నెల్లూరు జిల్లా పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ అధికారులకు మంత్రి పలు సూచనలు చేస్తున్నారు. మంత్రి నారాయణ సేవా దృక్పథాన్ని, కార్య దక్షతను నగరవాసులు కొనియాడుతున్నారు.

## జలమయమైన తహసిల్దార్ కార్యాలయం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండల తాసిల్దార్ కార్యాలయం ప్రస్తుతం తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు జలమయం అయింది కార్యాలయంలోని ఉన్న అన్ని గదులు వర్షానికి ఉరిసాయి వరండాలో నీరు నిలువజేరి నీటి గుంటగా తలపిస్తుంది కార్యాలయానికివచ్చేటువంటి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అంతేకాకుండా కార్యాలయ గదుల్లో ఉన్న సిబ్బంది రికార్డులన్నీ కూడా తడిసిపోతాయని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యాలయం ఎప్పుడు నిర్మాణం చేసింది కనుక ప్రస్తుతం అది శిధిలావస్థకు చేరింది ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయంతో సిబ్బంది పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడింది గతంలో కార్యాలయానికి ఏర్పాటుచేసిన పిట్టగోడలన్నీ కూడా పడిపోయి వాటికి మరమ్మతులు చేయించారు అయినప్పటికీ కార్యాలయం పాతబడిపోవడంతో వర్షపు నీరు దిగి పురుస్తూ ఉంది కావున అధికారులు స్పందించి వర్షం వచ్చినప్పుడు కార్యాలయాన్ని పరిశీలించి తగిన విధంగా నూతన నిర్మాణమా లేదా మరమ్మత్తులు చేయించడం ఆలోచించినట్లయితే కార్యాలయానికి వచ్చే ప్రజలకు మేలుగా ఉంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీ ఎంఎస్ఎంఈ చైర్మన్‌ని కలిసిన గునుకుల కిషోర్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ఇటీవల జిల్లాలో జరిగిన పరిణామాలన్నీ పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలిస్తున్నారని జనసేన నాయకులు,జన సైనికులు వీర మహిళలు సంయమనం పాటించి అధ్యక్షుల వారి నిర్ణయానికి వేచి ఉండాల్సిందిగా తెలిపారు. తొందరపడి ఎటువంటి స్టేట్మెంట్లు ఇవ్వవద్దని జనసేన పార్టీ బలోపేతానికి అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్వయంగా పూనుకున్నారని వారు తెలిపారు.

## తుఫాన్ తాకిడికి నేలకొరిగిన పంటలు



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** గత రెండు రోజులుగా తుఫాన్ ప్రభావంతో మండలంలోని సింగారెడ్డిపల్లి, సంగసానపల్లి, దేవిశెట్టిపల్లి, నెమళ్ళదిన్నె ,పబ్బులేటిపల్లి మరియు బోడసిద్దయ్యపల్లితోపాటు పలు గ్రామాలలో దెబ్బతిన్న పంట పొలాలను బుధవారం వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి సచివాలయ సిబ్బందితో కలిసి పరిశీలించారు. మండలంలో సుమారు 60 నుంచి 70ఎకరాలు పంట పొలాలు దెబ్బతిన్నాయని అందులో ఎక్కువ శాతం వరి పంట పొలాలు ఉన్నాయని ఆయన తెలిపారు. పరిశీలించిన పంటల వివరాలను వీలైనంత త్వరలో ఉన్నతాధికారులకు నివేదిక పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. పంట నష్టపోయిన రైతులు ఎవరు అధైర్యపడవద్దని ప్రభుత్వం సహాయం అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. దాదాపుగా చేతికి వచ్చిన వరి పంట నష్టపోయిన రైతులు ఆవేదన చెందుతున్నారు. గోనువారి పల్లకి చెందిన రైతు కుర్ర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఇంకో వారంలో కోతలను మొదలు పెట్టాలనుకుంటున్ననని తుఫాను కారణంగా చేతికి వరి పంట సైతం నీట మునగడంతో సుమారు నాలుగు లక్షల మేర నష్టం వాటిలిందని తెలిపారు. ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందించాలని అధికారులను రైతులు కోరుతున్నారు.



## రహదారి మార్గం సుగమం చేయండి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పంచాయతీ పరిధిలోని వింజమూరు ఆత్మకూరు ప్రధాన రహదారి నుండి బైపాస్ రోడ్డుకు కలిసే రహదారిని సుగమం చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు దేవతా మహల్ నుండి సరస్వతీ స్కూల్ మీదుగా వెళ్లే ప్రధాన రహదారి చాలా అసౌకర్యంగా ఏర్పడడంతో ఆ ప్రాంతం గుండా వెళ్లి రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారి గుండా ఎస్టీ కాలనీకి చెందిన అనేకమంది ప్రతినిత్యం తమ నిత్య అవసరాల కోసం వింజమూరులోకి వస్తుంటారు. ఆ వచ్చే మార్గం సరిగా లేకపోవడంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు గతంలో ఈ రహదారి రెండుసార్లుగా సీసీ రోడ్లుగా మంజూరైన ఏఓ కారణాలతో నిర్మాణం జరగలేదు అందుచేతనే ఈ ప్రాంత రైతన్నలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రహదారి గుండా పాఠశాలకు వచ్చే విద్యార్థిని విద్యార్థులు కాలనీకి వెళ్లి కాలనీ వాసులు పొలాలకు వెళ్లే రైతన్నలు కనీసం నడిచి వెళ్లేందుకు కూడా వీలు లేకుండా తయారైంది తమ పశువులకు మేత తెచ్చుకునేందుకు కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ రహదారి ఏర్పాటు అయినట్లయితే రైతన్నలకు పాఠశాల విద్యార్థులకు కాలనీవాసులకు తీవ్ర సౌకర్య వంతంగా ఉంటుందని స్థానికులు మరి కాలనీవాసులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనాను సంబంధిత అధికారులు స్పందించి ఆ మార్గాన్ని పరిశీలించి ఏర్పాటు చేయగలరని పలువురు కోరుతున్నారు.

## ప్రభుత్వం నేతన్నలను ఆదుకోవాలి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** తుఫాన్‌ల నేపథ్యంలో గత 15 రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం తోడేరు వీవర్స్ కాలనీలో మగ్గం గుంతల్లోకి నీరు చేరింది. మగ్గం గుంటలోకి నీరు ఎక్కువగా చేరడంతో చేనేత కార్మికులు జీవనోపాధిని కోల్పోయారు. మరో 15 రోజులు పాటు మగ్గంలోకి దిగేదానికి వీల్లేకుండా పోయింది. మగ్గం మీద ఉన్నపడుగు మెత్తగా అయిపోయి చీర తయారు చేసే దానికి వీలు లేకుండా పోయింది. దీంతో సర్వేపల్లి వైయస్సార్సీపీ చేనేత విభాగం అధ్యక్షులు పముజుల శంకరయ్య బుధవారం చేనేత కార్మికుల్ని కలిసి మగ్గాలను పరిశీలించారు. పదిహేను రోజులుగా పనిలేక ఆకలితో అలమటిస్తున్న చేనేత కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం రూ.15వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. అలాగే చేనేత కార్మికులకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తుఫాన్ బాధితులకు ఆపన్న హస్తం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో కసుమూరు పునరావాస కేంద్రంలో ఉన్న యస్సీ, యస్టీ ప్రజలకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక టిడిపి నాయకుడు సోమశిల చిన్నబాబు సుమారు 500 మందికి భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు.అలాగే సోమిరెడ్డి ఆర్థిక సాయంతో గిరిజనులకు దుప్పట్లు పంపిణీ చేసి, ఉచిత వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రావూరు రాధాకృష్ణమ నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కట్టం రెడ్డి రాధాకృష్ణ రెడ్డి, చల్లా నాగార్జున రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ కల్పన తదితరులు పాల్గొన్నారు.

# పొట్టేపాళెం కలుజుపై తాత్కాలికంగా మరమ్మత్తులు

## మరమ్మత్తు పనులును పరిశీలించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పొట్టేపాళెం కలుజు పై మొంథా తుఫాన్ నేపథ్యంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నందున తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కలుజుపై రోడ్డు దెబ్బతినగా, జరుగుతున్న మరామ్మత్తు పనులును ఆర్ అండ్ బి అధికారులతో కలసి టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తుఫాన్ సహాయకచర్యలను నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో స్థానిక నాయకులు, అధికారులతో కలిసి సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.అలాగే నెల్లూరు రూరల్ ప్రజల చిరకాల కల, పొట్టేపాళెం కలుజు మీద బ్రిడ్జికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అతి త్వరలో శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు.మొంథా తుఫాన్ నేపథ్యంలో కురిసిన భారీ వర్షాల వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎక్కడికక్కడ సహాయక చర్యలలో పాల్గొన్న క్లస్టర్ ఇన్‌ఛార్జులకు, కార్పొరేటర్లుకు, డివిజన్ అధ్యక్షులకు, నాయకులకు మరియు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులురెడ్డి, వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, సర్పంచ్ ఏడుకొండలు, ఎంపీటీసీ నేరెళ్ల నారాయణ, టిడిపి నాయకులు కందల హరి యాదవ్, జననీ బాబు, ముత్యాల సుబ్రమణ్యం, జితేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# 24వ డివిజన్‌లో పర్యటించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక తల్పగిరి కాలనీ, రెవెన్యూ కాలనీ, విక్రమ్ నగర్ ప్రాంతాలలో బుధవారం పర్యటించారు. నెల్లూరు నగరవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా డ్రైను కాలువల పూడికతీత పనులను పర్యవేక్షించారు. అవసరమైన ప్రాంతాలలో జెసిబి, బ్రేకర్ల సహాయంతో కాలువలను తవ్వి వరద నీరు ప్రవహించేలా కమిషనర్ చర్యలు తీసుకున్నారు. ప్రధాన మార్గాల వెంబడి వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని స్థానిక అధికారులను కమిషనర్ ఆదేశించారు. నగరవ్యాప్తంగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో ప్రజలకు అల్పాహారం అందజేశారు. కేంద్రాలలో నిర్వాసితులకు అన్ని వసతులు అందేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు స్థానిక 24వ డివిజన్ కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంతంలోని గిరిజన కాలనీ, ఎస్సీ కాలనీ ప్రజలకు, ఇందిరమ్మ కాలనీ ప్రాంతంలో సర్కస్ వృత్తుల వారికి, బేడా బుడమజంగం సంచార జాతుల వారికి అల్పాహారం పొట్లాలను వార్డు సచివాలయ కార్యదర్శులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఏఈ అర్చిత, శానిటేషన్ విభాగం, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

### మొంథా తుఫాన్ నేపథ్యంలో..

# నావూరు పెద్దవాగును పరిశీలించిన కాకాణి

## భారీగా తరలివచ్చిన వైసీపీ శ్రేణులు





**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పొదలకూరు మండలంలోని నావూరు పెద్దవాగును బుధవారం మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి వైసీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ.. మొంథా తుఫాన్ నేపథ్యంలో తాను నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా ఈరోజు నావూరు పెద్దవాగును పరిశీలించడం జరిగిందన్నారు. వర్షాకాలం వస్తే నావూరు, చెన్నారెడ్డిపల్లి, బోగసముద్రం, కొండలరాయుడు కండ్రిగ గ్రామాల ప్రజలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోతారని అన్నారు. చిన్నపాటి వర్షానికే పెద్దవాగు పొంగి రాకపోకలకు అంతరాయం కలుగుతుండడంతో ఈ గ్రామాల ప్రజలు తరతరాలుగా క్షోభను అనుభవిస్తున్నారని అన్నారు. వారి పరిస్థితిని గమనించిన తాను మంత్రిగా 2023లో పెద్దవాగుపై హై లెవెల్ వంతెన నిర్మాణానికి మూడు కోట్ల 62 లక్షలు మంజూరు చేయించానని చెప్పారు. మూడు నెలల నుంచి ఐదు నెలల లోపల పూర్తి కావలసిన ఈ బ్రిడ్జి కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒకటిన్నర సంవత్సరమైనా ఇప్పటికీ అసంపూర్తిగా ఉందంటే అది ప్రస్తుత పాలకుల అసమర్థత, చేతకానితనం కాదా అని ప్రశ్నించారు. తాను అధికారంలో ఉన్నా, లేకున్నా 24/7 ప్రజా సమస్యలపై పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బచ్చుల సురేష్ కుమార్ రెడ్డి, మందల వెంకటశేషయ్య, రావుల ఇంద్రసేన్ గౌడ్, గోగిరెడ్డి గోపాల్ రెడ్డి,వాకాటి శ్రీనివాసులు రెడ్డి, మద్దిరెడ్డి రమణారెడ్డి, షేక్ అంజాద్, దాదిబత్తిన విజయభాస్కర్ రెడ్డి, నరసింహులు నాయుడు, కాకు పెంచలయ్య, చొప్ప రమేష్, కట్టా పెంచల భాస్కర్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు దుప్పట్లు పంపిణీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అల్పపీడనం, మొంతో తుఫాన్ కారణంగా గత వారం రోజుల నుంచి ఎటువంటి కూలి పనులకు పోకుండా రెక్కాడితే డొక్కాడని ఆత్మకూరు మండలం వెన్నవాడ గ్రామ ఎస్టీ కుటుంబాలకి జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గం పసుపులేటి శ్రీరామ్ ఆధ్వర్యంలో దుప్పట్లు, కూరగాయలను బుధవారం పంపిణీ చేశారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు చదలవాడ హరీష్ మృదుల సహకారంతో వెన్నవాడ గ్రామంలోని ఎస్టీ కుటుంబలకు కూరగాయలు, దుప్పట్లు పంపిణీ చేశారు. దీనికి సహకరించిన చదలవాడ హరీష్, మృదుల గలకు వెన్నవాడ గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి శ్రీరామ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# పునరావాస కేంద్రంలో టీడీపీ నేతల సేవలు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలు మేరకు మొంథా తుఫాన్ కారణంగా ఆత్మకూరు పట్టణంలోని తుఫాన్ పునరావాసం కేంద్రం అయినా ఇంటిగ్రేటెడ్ బాయ్స్ హాస్టల్ (బైపాస్ రోడ్డు, వెంకటరావుపల్లి)ను ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీ తుమ్మల చంద్ర రెడ్డి బుధవారం పరిశీలించారు. బాధితుల యొక్క సమస్యలను అడిగి తెలుసుకొని, తుఫాన్ కారణంగా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించి, బాధితులకు భోజనం వడ్డించి సేవలందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మునిసిపల్, రెవిన్యూ అధికారులు, 02వ వార్డ్ కౌన్సిలర్ శివకోటా రెడ్డి పాల్గొన్నారు.

# దుప్పట్లు పంపిణీ చేసిన టీడీపీ నాయకులు



**కోవూరు, మేజర్‌న్యూస్ :** తుఫాన్ ప్రభావంతో పునరావాస కేంద్రంలో ఉన్న వరద బాధితులకు దుప్పట్లు బెడ్ సీట్లు అందజేసిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి టీడీపీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. బండార్మాన్యం పునరావసర కేంద్రంలో ఉన్న వరద బాధితులకు దుప్పట్లు బెడ్ షీట్లు పంపిణీ చేసి వారు మాట్లాడారు. కోవూరు మండల పరిధిలోని పడుగుపాడు పంచాయతీ బండారు మన్యం ప్రభుత్వ పాఠశాల నందు పునరావాస కేంద్రంలో ఉన్న బాధితులకు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆదేశాల మేరకు పడుగుపాడు టీడీపీ ఇన్‌చార్జ్ మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో వార్త బాధితులకు దుప్పట్లు పరుపులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నేత దారపనేని శ్రీనివాస నాయుడు పడుగుపాడు టీడీపీ అధ్యక్షులు భత్తల రమేష్ మాట్లాడుతూ.. తుపాను ప్రభావంతో ఏడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆదుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు పడుగుపాడు టిడిపి నాయకులు కూటమి నాయకులు వరద బాధితులకు దుప్పట్లు పరుగులు పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు. బాధ్యతలు దుప్పట్లు కోర్పులు అందజేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రమాదపుటంచన ఊటుకూరు జువ్వు గుంటపాలెం చెరువులు

**● వింజమూరు మండలంలో తుఫాన్ ప్రభావానికి నిండిన 17 చెరువులు ● మండలంలో 12 చెరువులకు 75శాతం మరో2, చెరువులకు25శాతం చేరిన నీరు ● చెరువులను పరిశీలించిన, డీఈ రమణారావు, ఏఈలు శ్రీనివాసులు, మహేంద్ర, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి**



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో వింజమూరు మండలంలో ఉన్న 31 చెరువులకు గాను 17 చెరువులు పూర్తిగా నిండినట్లు 12 చెరువులకు 75శాతం నీరు చేరినట్లు, మరో రెండు చెరువులకు 25శాతం నీరు చేరినట్లు ఇరిగేషన్ డిఈ రమణారావు తెలిపారు. బుధవారం ఇరిగేషన్ డీఈ రమణారావు, ఏఈలు మహేంద్ర,శ్రీనివాసరావు, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డితో కలిసి చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఊటుకూరు, జువ్వుగుంటపాలెం చెరువులు, ప్రమాదపుటంచున ఉన్నాయని, జుగుంటపాలెం చెరువు అలుగు సమీపంలో బండ్లబాట వద్ద నీరు బయటకు వస్తుందన్నారు. యుద్ధ ప్రాతిపదికన చెరువు కట్టకు మరమ్మత్తుల చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఊటుకూరు చెరువు కట్ట బలహీనంగా ఉందని తొమ్మిది లక్షల రూపాయలతో ప్రతిపాదనలను పంపించడం జరిగిందన్నారు. ప్రస్తుతానికి కట్ట బలహీనంగా ఉన్న ప్రాంతంలో మట్టిని తోలి చ దును చేసేందుకు ప్రయత్నం ప్రయత్నం చేస్తామన్నారు. నల్లగొండ బొడ్డు వాగు చెరువు, చంద్రపడియ చెరువు, బుక్కాపురం చెరువు, మలపరాజు వాగు చెరువు, శంఖవరం చెరువు, ఊటుకూరు ఊర చెరువు, తక్కెళ్ళపాడు చెరువు, రావిపాడు పెద్ద చెరువు, కాటేపల్లి పెద్ద చెరువు, తమీద పాడు పెద్ద చెరువు, బాడవ చెరువు, ఇర్ల చెరువు, నల్లగొండ్ల ఊర చెరువు, కాటేపల్లి ఊర చెరువు, రావిపాడు ఊర చెరువు, బత్తిన వారి పల్లి పెద్ద చెరువు, బొమ్మరాజు చెరువులు పూర్తిగా నిండాయన్నారు. ఎర్రబల్లి పాలెం పెద్ద చెరువు, వింజమూరు పాత చెరువు, రామలింగారెడ్డి పెద్ద చెరువు, ఎర్ర చెరువు, అంకాలమ్మ చెరువు గుండె మడగల, ఏకమ్మ చెరువు జువ్వ గుంట పాలెం, మిట్ట చెరువు నంది గుంట, ఏ కిస్తీపురం పెద్ద చెరువు, ఏకిస్తీపురం గ్రామ చెరువు, నంది గుడి వాగు ఊటుకూరు పెద్ద చెరువు, చింతలపాలెం చెరువు, చాకలి కొండ చెరువులు 75శాతం నిండాయని తెలిపారు. మోట చింతలపాలెం చెరువు, ఓబులమ్మ చెరువులకు 25శాతం నీరు చేరినట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. వారి వెంట ఏగినేని శ్రీనివాసులు రైతులు ఉన్నారు.

# జాతీయ ఐక్యతా సందేశంతో సర్దార్ పటేల్ జయంతి

**▶ వీఎస్‌యూ ఆధ్వర్యంలో ఏర్పాట్లు**
**▶ 31న నెల్లూరులో, నవంబర్ 7న కావలిలో ఐక్యతా పాదయాత్రలు**




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** భారత ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యూ) వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ప్రజలందరూ ఈ వేడుకల్లో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 'మేర యువ భారత్' ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని కస్తూర్బా కళాక్షేత్రంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జాతీయ ఐక్యత కోసం సర్దార్ పటేల్ చేసిన కృషి అప్రతిమం. ఆయన ఐక్యతా స్ఫూర్తి నేటి యువతకు మార్గదర్శకం కావాలని పేర్కొన్నారు. వీఎస్‌యూ అనుబంధ కళాశాలలందులో పటేల్ జయంతిని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకల భాగంగా అక్టోబర్ 31న నెల్లూరు నగరంలో, నవంబర్ 7న కావలిలో ఐక్యతా పాదయాత్రలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. జిల్లా యువజన అధికారి ఆకుల మహేంద్రరెడ్డి మాట్లాడుతూ.. అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా నెల్లూరు వీఆర్‌సీ సెంటర్ నుంచి సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించబడుతుంది. విద్యార్థులు, యువజన సంఘాలు, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సేవకులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. వీఎస్‌యూ రిజిస్ట్రార్ డా. సునీత మాట్లాడుతూ.. సర్దార్ పటేల్ దార్శనిక నాయకత్వం భారతదేశ ఐక్యతకు పునాది వేసింది. యువత ఆయన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డా. అల్లం ఉదయ్‌శంకర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. వెంకట సుబ్బారెడ్డి, కమ్యూనికేషన్ అధికారి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భోజనం ప్యాకెట్లు పంపిణీ చేసిన అధికారులు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాను ప్రభావంతో నగరవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలకు సహాయక చర్యల్లో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ ఆదేశాల మేరకు స్థానిక 24వ డివిజన్ కల్లూరు పల్లి ఇందిరమ్మ కాలనీ, కాటికాపర్ల కాలనీ, ఎస్.టి కాలనీ ప్రాంతాలలోని నిర్వాసిత ప్రజలకు 300 మధ్యాహ్న భోజనం ప్యాకెట్లను బుధవారం వార్డు సచివాలయ కార్యదర్శులు పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్ అరవ శ్రీనివాసులు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ రెవెన్యూ ఇన్స్పెక్టర్ వై.శ్రీనివాసులు, అడ్మిన్ కార్యదర్శి ముని కిరణ్, విలేజ్ రెవెన్యూ కార్యదర్శి జనార్ధన్, వెల్ఫేర్ కార్యదర్శి షబ్బీర్, శానిటేషన్ కార్యదర్శి బ్రహ్మానాయుడు, ప్లానింగ్ కార్యదర్శి ఖుదియా హసన్, మహిళా పోలీస్ కార్యదర్శి దేవి, ఏఎన్ఎం నీలిమ, బిల్ కలెక్టర్ గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

## నీట మునిగిన జలదంకి చెన్నకేశవ స్వామి ఆలయం



**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన జలదంకిలోని చారిత్రక శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయం ప్రస్తుతం నీటితో నిండిపోయింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఆలయ ప్రాంగణంలోకి, వర్షపు నీరు చేరింది. కార్తీక మాసం కావడంతో నిత్యం స్వామి దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. అయితే, ఆలయమంతా నీరు నిలిచిపోవడం వల్ల భక్తులకు స్వామివారి దర్శనం కష్టంగా మారింది. ఆలయం లోపల ప్రవేశించేందుకు, ప్రదక్షిణలు చేసేందుకు వీలు లేక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ.. గుడిలోకి వచ్చిన నీరు బయటకు పోయేందుకు సరైన వీలు లేక నిలిచిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నిలిచిన నీటి కారణంగా పవిత్ర కార్తీక మాసంలో స్వామివారికి నిర్వహించే పూజలకు ఆటంకం ఏర్పడుతోందని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి, ఆలయం నుండి నీటిని తొలగించేందుకు, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి రాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని భక్తులు, కోరుతున్నారు.

## పునర్వాస కేంద్రంలో హోమియో వైద్యశిబిరం




**నెల్లురు సిటీ, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ ముందు జాగ్రత్తలో భాగంగా ఇనమడుగులోని హైస్కూలు నందు పునరావస కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. లోతట్టు ప్రాంతాలలోని ప్రజలను ఇక్కడ ఉంచడం జరిగింది. ఈ పునరావస కేంద్రంలో సుమారు 100 మంది దాక ఉన్నారు వారికి తక్షణ వైద్యసదుపాయాలు కల్పించడం కోరకు ఇనమడుగు హోమియో వైద్యులు డా కరుణాకర్ మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. అక్కడ ఉన్న వారందరికి వైద్యపరిక్షలు నిర్వహించి తగిన హోమియోపతి మందులను అందిచడం జరిగింది. అలానే సీజనల్ మెడిసిన్ ప్రివెంటివ్‌గా ఇవ్వడం జరిగింది. హోమియోపతి అనేది అక్యుట్, క్రానిక్ వ్యాధులను త్వరితగతిన, సురక్షితంగా, శాశ్వతంగా తగ్గించే విధానమని ఏ విధమైన సైడ్ ఏఫెక్ట్స్ కలిగించని ఏకైక విదానం హోమియోపతి. తుఫాన్, వరదలు వచ్చినపుడు ఏలా ఉండాలో వివరిస్తూ, ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ క్యాంపును స్టాటిస్టికల్ ఆఫీసర్ సహాన సందర్శించారు. అన్ని అడిగి ముఖ్యంగా హోమియోపతి గురించి అక్కడ ఉన్న వారిలో ఏమెమి ఆరోగ్య సమస్యలు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు విఆర్వో జగదీష్, హరిక్రిష్ణ, ఆశా, అంగన్ వాడి స్టాఫ్, హోమియో వైద్య శిబ్బంది రామక్రీష్ణ పాల్గొన్నారు.

## భోజన వసతి కల్పించిన డాక్టర్ శ్రావణ్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాను కారణంగా కురిసిన వర్షాలతో ఇళ్లలోకి వర్షపు నీరు వచ్చి ఇబ్బందులు పడుతున్న ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 21వ వార్డు పరిధిలోని మోడల్ ఎస్టీ కాలనీ వాసులకు ఆత్మకూరు అభిరామ్ వైద్యశాల మేనేజింగ్ డైరెక్టర్, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్ భోజన వసతి కల్పించారు. తమ సిబ్బంది ద్వారా 200 మంది ఎస్టీలకు భోజన వసతి కల్పించారు. ఇంకా ఏమైనా అవసరమైతే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. తమకు భోజన వసతి అందించిన డాక్టర్ శ్రావణ్ కుమార్‌కు, వారి సిబ్బందికి కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మొంథా తుఫాను బాధితులకు జనసేన అండ

**● డిప్యూటీ సీఎం పిలుపు మేరకు సహాయక చర్యలు**
**● కొత్తూరు గిరిజన ప్రాంతంలో ఆహార పొట్లాల పంపిణీ**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాను తీవ్రత వల్ల తీవ్రంగా ఇబ్బంది పడిన నెల్లూరు జిల్లాలోని కొత్తూరు గిరిజన ప్రాంతంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ బుధవారం పర్యటించారు. జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఆయన బాధితుల పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో బాధితులకు తక్షణ సహాయం అందించాలన్న సంకల్పంతో, మల్లికార్జున యాదవ్, ఇతర జనసేన నాయకులు సుమారు 300 మంది గిరిజనులకు ఆహార పొట్లాలు, మంచినీరు, బ్రెడ్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ.. 'ప్రతి బాధితుడికి అండగా నిలబడటమే మా ప్రథమ బాధ్యత. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో, తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో మా సహాయక చర్యలు నిరంతరంగా కొనసాగుతాయి. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది' అని భరోసా ఇచ్చారు. ఈ సహాయక కార్యక్రమంలో జనసేన నాయకులు పెయ్యల పవన్ కుమార్, వర్షాచలం రాజేష్, పేనేటి శ్రీకాంత్, కృష్ణ, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేసిన తప్పు మళ్ళీ చేయద్దు : న్యాయమూర్తి వాణి



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** క్షణికావేశంలోనో ఉద్దేశపూర్వకంగానో చేసిన తప్పులకు శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు శిక్ష అనంతరం విడుదలై మంచి జీవితాన్ని గడపాలని, చేసిన తప్పులు మళ్ళీ చేయొద్దని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి హితవు పలికారు రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ.శ్రీనివాస్ సూచనలతో న్యాయమూర్తి వాణి బుధవారం నాడు జిల్లా జైలును సందర్శించారు. జిల్లా జైలును సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి వాణి మాట్లాడుతూ.. జైలు జీవితం ప్రతి ఖైదీ లో పరివర్తన తీసుకు రావాలని జైలు జీవితం గడిపే ప్రతి ఒక్కరూ నేరస్థులు కాదని పేర్కొన్నారు. పశ్చాత్తాపంతో కూడిన పరివర్తన చెందితే భవిష్యత్తు ఆనందంగా ఉంటుందని భార్యా పిల్లలను తల్లి తండ్రులను సమాజంలో గౌరవ ప్రదమైన స్థానం కల్పించ వచ్చని న్యాయమూర్తి సూచించారు. అనంతరం ఖైదీలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. వారి బ్యారక్ లలో పరిశుభ్రత పాటించాలని ఆరోగ్య సంరక్షణ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఖైదీలకు వైద్య సదుపాయం అందించాలని న్యాయమూర్తి సూచించారు. తదుపరి వారి యొక్క కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. న్యాయవాదిని నియమించుకోలేని రిమాండ్ ఖైదీలకు ఉచితంగా న్యాయవాదులను నియమిస్తామని పేర్కొన్నారు. అలాగే కేంద్రకారాగారం నందు పేరా లీగల్ వాలంటరీని నియమించడం జరిగిందని వారి ద్వారా అవసరమైన వారు అర్జీల రూపంలో ఇవ్వవలసిందిగా కోరినారు తదుపరి గ్రీవెన్స్ బాక్స్ ను ఓపెన్ చేసి చూసినారు తదుపరి మహిళా ఖైదీలను అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ సిహెచ్ బాల మహేష్ డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ హర్ష ముజీబ్ కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి వనరులకు జలకళ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మొందా తుపాన్ ప్రభావంతో సాగునీటి వనరులకు జలకళ సంతరించుకున్నట్లు జలవనరుల శాఖ డీఈ కె.చంద్రమౌళి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని సీతారామపురం, ఉదయగిరి మండలాల్లో 66 చెరువులు ఉండగా 90 శాతం చెరువులు పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకున్నాయన్నారు. కొన్ని చెరువులు అలుగులు పారుతున్నాయన్నారు. మిగిలిన 10శాతం చెరువులు సైతం త్వరలో పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకొంటాయన్నారు. నియోజకవర్గంలో ఏకైక జలాశయమైన గండిపాళెం జలాశయం పూర్తి సామర్థ్యం 35 అడుగులు కాగా 19 అడుగులకు చేరిందన్నారు. పైతట్టు ప్రాంతంలో పిల్లాపేరు, దున్నపోతుల వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో జలాశయానికి 3,850 క్యూసెక్కుల ప్రవాహం వస్తుందన్నారు. జలాశయం నీటిమట్టం ఇంకా పెరిగే అవకాశముందన్నారు. చెరువులకు గండ్లు పడకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. కుంటలు, చెరువులు, జలాశయాల్లో నీటితో నిండి ఉండడంతో పిల్లలు, పెద్దలు అటువైపు వెళ్లరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈలు వేణు, సురేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్న సంఘం గిరిజనులకు అన్నదానం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** తుఫాను సందర్భంగా పైనంపురం విలేజ్ క్లినిక్ పునరావాసం కేంద్రంలో ఉన్నటువంటి చిన్న గిరిజన సంఘం భాధిత కుటుంబాలకు ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ యాజమాన్యం భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేసింది. ప్రాజెక్టు అధికారులు బుధవారం మేజర్ న్యూస్ కు తెలిపారు. రెండు రోజులపాటు మూడు పూటలా ఆహారాన్ని ఏర్పాటు చేసినట్లు అన్నారు. తాసిల్దార్ స్వప్న, సర్పంచ్ విజయకుమార్ సూచన మేరకు సిఎస్ఆర్ నిధులు ఖర్చు పెట్టామని తెలిపారు. ఈ కార్యక్రమం పట్ల గిరిజనులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**కోవూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు మండల పరిధిలోని స్టవ్ బీడీ కాలనీ లక్ష్మీనారాయణపురం పక్కన ఉన్న వేగూరు కాలవలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది కాలవ నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకుని సంఘటన స్థలాని పరిశీలించారు. స్థానికులను వివరాలు ఆడిగితెలుసుక్కున్నారు ఆనంతరం సీఐ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవలి భారీ వర్షాల కారణంగాపై ప్రాంతాల నుంచి నీటి ప్రవాహంతో మృతదేహం కొట్టుకువచ్చి ఉండొచ్చని అని సుమారు మూడు రోజుల క్రితం నీటి ప్రవాహం ద్వారా కాలువలో కోట్టుకు వచ్చి ఉంటుందని తెలిపారు. మృతదేహం పూర్తిగా గుర్తుపట్టలేని విధంగా కుళ్లిపోవడంతో ఎవరనేది గుర్తించలేకపోతున్నామన్నారు విచారణలో పూర్తి వివరాలు తెలియాల్సిందని తెలిపారు.

## పూరి గుడిసెలను పరిశీలించిన అధికారులు



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈ నేపథ్యంలో పొదలకూరు పట్టణంలోని శివాలయం వీధిలోని ముంపు ప్రాంతాన్ని బుధవారం ఎంపిడిఓ నరసింహారావు, హౌసింగ్ డిఈ ఎండీ జహీరుద్దీన్ అహ్మద్ హౌసింగ్ ఏఈ మహేష్‌లు పరిశీలించారు. ఒకే గుడిసెలో ఐదు కుటుంబాలు నివాసం ఉంటున్న విషయాన్ని టిడిపి నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్థలం ఉంటే ఇళ్లు నిర్మించే అవకాశం కల్పిస్తామని అధికారులు తెలపడంతో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఇళ్ల స్థలాలు ఇప్పించి ఇళ్లు నిర్మిస్తామని నాయకులు ఆదాల మురళి బాధితులకు హామీ ఇచ్చారు.

## గిరిజన కాలనీలో ఆహార పొట్లాలు, పట్టలు పంపిణీ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం నవాబ్ పేట చిన్న బాలయ్య మున్సిపల్ హై స్కూల్ పక్కనగల చెంచులక్ష్మి యానాది కాలనీలో నివసిస్తున్న సుమారు వందమంది యానాదులకు గిరిజన యానాది విద్యా చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పులి చెంచయ్య అల్లుడు సామ సృజన్ రెడ్డి చేతుల మీదుగా ఆహార పొట్లాలు అందజేశారు. మూడు గుడిసెలకు ఉరవకొండ పట్టలు పంపిణీ చేశారు. అనంతరం జమ్మిపాలెం గిరిజన కాలనీ వాసులు ఇనమడుగు జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పునరావాస కేంద్రంలో ఉన్న విషయం గిరిజన విద్యా చైతన్య వేదిక యువజన విభాగం అధ్యక్షుడు యాకసిరి లోక్ సాయి తెలుసుకొని ఆహార పొట్లాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు మహేష్ పులి నాగ సులక్షణ్ తదితరులు పాల్గొన్నారు.

## మూలస్థానేశ్వర స్వామికి ప్రాకారోత్సవం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలో వెలసియున్న శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి ఆలయం నందు కార్తీక మాసం సందర్భంగా బుధవారం భక్తులు విశేషంగా స్వామి అమ్మవార్ల దర్శనానికి విచ్చేశారు. అనంతరం సాయంత్రం స్వామి అమ్మవార్ల ప్రాకారోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులకు దేవస్థానం వారు తీర్థ ప్రసాదాలు అందించారని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

## పసుపు పంట పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మెంథాతుఫాన్ కారణంగా కురిసిన అధిక వర్షాలు కు దెబ్బతిన్న ఉద్యాన పంటలను బుధవారం ఉదయగిరి ఉద్యాన వన అధికారిణి జయశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మండలంలోని బండగానపల్లి పంచాయతీ గంగులవారి చెరువు పల్లెలో ఉన్న పసుపు పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ.. పంటలలో నిలిచిన నీరును బయటికి పాదుల ద్వారా పంపించాలన్నారు. వర్షం ఆగిన తదుపరి 13-0-45 రకం మందును ఐదు నుండి 10 గ్రాములు చొప్పున లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. దుంప కుళ్ళు నివారించడానికి మోనోకో జబ్ రెండు గ్రాములు లీటరు నీటికి కలిపి పంట మొత్తం తడపాలన్నారు. ఈ చర్యలు పాటించి పసుపు పంటను ఎటువంటి చీడపీడ రోగాలు నుండి కాపాడుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో బండగానిపల్లి విఏఏ వెంకటేశ్వర్లు రైతు సంఘ అధ్యక్షుడు కాకు వెంకటయ్య, పసుపు రైతులు, బొప్పాయి రైతులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో బైక్ పై వ్యక్తి విరంగం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి పట్టణానికి చెందిన ఓ వ్యక్తి మద్యం సేవించి బైక్ పై వీరంగం సృష్టిం చడంతో నలుగురు వ్యక్తులు గాయపడిన సంఘటన బుధవారం పంచాయతి బస్టాండ్‌లో జరిగింది. సేకరించిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన ఎస్.బుజ్జి మద్యం మత్తులో బైక్‌పై వెళ్తు మొదటగా బస్టాండ్ సెంటర్లో నడుచుకుంటూ వెళ్తున్న సీతారాంపురం మండలం బసినేనిపల్లికి చెందిన భాగ్యమ్మను ఢీకోట్టడంతో కింద పడిపోవడంతో ఆమెకు తల వెనుక భాగంలో గాయమైంది. అనంతరం గండిపాలెం వెళ్లే మార్గంలో బైక్‌పై వెళ్తున్న తిరుమలాపురం గిరిజన కాలనీకి చెందిన టి.సర్వ, వాసు, వెంకాయమ్మల బైక్‌ను ఢీకొట్టాడు. ఈ సంఘటనలో సర్వర్ష తీవ్రంగా గాయపడగా వాసు, వెంకాయమ్మ లను స్వల్పగాయాలైనాయి. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. బుజ్జి ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# తుఫాను నష్ట నివారణ చర్యలను వెంటనే ప్రారంభించండి

## అన్ని గ్రామాల్లో పరిస్థితులను చక్కదిద్దండి : మంత్రి ఆనం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** తుఫాన్ నష్ట నివారణ చర్యలు వెంటనే చేపట్టాలని, అన్ని గ్రామాల్లో పరిస్థితులను చక్కదిద్దాలని రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. తుఫాన్ అనంతరం తీసుకోవలసిన చర్యలపై ఆత్మకూరు నియోజకవర్గ అధికారులతో రామ నారాయణ రెడ్డి బుధవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్ని గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా పంచాయతీ అధికారులు శానిటేషన్ కార్యక్రమాలు వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆనం ఆదేశించారు. గ్రామాల్లో చెట్ల కొమ్మలు విరిగిపడి కలిగిన విద్యుత్ అంతరాయాన్ని వెంటనే పునరుద్ధరించాలని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల వద్ద పోలీసు సిబ్బందిని నియమించి ఎవరు కూడా అటు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రోన్ విజువల్స్ తీసి బ్లాక్ అయిన రోడ్లను గుర్తించి వెంటనే నివారణ చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రధాన ఆసుపత్రి తో పాటు అన్ని పిహెచ్ సి లలో వైద్యులు అందుబాటులో ఉండాలని, ఎక్కడైనా తాగునీరు కలుషితమైతే ఆ ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయాలని, పోలీసు, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి తుఫాన్ అనంతర నష్ట నివారణ చర్యలపై దృష్టి పెట్టాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచించారు.

# తుఫాన్ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్నీ చర్యలు : ఆర్డీఓ

## అధికారులతో కలిసి నెల్లూరు పాలెం పునరావస కేంద్రాన్ని పరిశీలించి ఎస్టీ కాలనీ ఇళ్ల పరిశీలన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మొంథా తుఫాన్ ప్రభావంతో ఆత్మకూరు డివిజన్ పరిధిలో ఎడ తెరిపి లేకుండా వర్షం కురుస్తూఉండగా అన్నీ చర్యలు తీసుకుంటున్నామని స్థానిక ఆర్డీవో భూమిరెడ్డి పావని తెలిపారు. ముఖ్యంగా మంగళ వారం ఉదయం నుండి భారీ వర్షం కురుస్తూ ఉండడంతో ఆత్మకూరు పట్టణంలోని పలు ప్రాంతాలు రోడ్లపై వర్షపు నీరు భారీగా ప్రవహిస్తూ ఉంది. సోమశిల జలాశయంలో ప్రస్తుతం 67 టీఎంసీలు నీటి నిల్వ ఉండగా ఎగువ ప్రాంతం నుండి 34వేల క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌కు వస్తుండగా 33వేల క్యూసెక్కుల నీటిని పెన్నానది దిగువకు విడుదల చేశారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆత్మకూరు డివిజన్లోని చెరువులలో అధిక శాతం నిండు కున్నాయి. అలాగే డివిజన్ పరిధిలోని పలు వాగులు పొంగి ప్రవహిస్తూ ఉన్నాయి. లోతట్టు ప్రాంతా ప్రజలను పునరావాస కేంద్రాలు తరలించేందుకు అధికారులు సలహాలు చేస్తున్నారు. ఇప్పటికే పునరావస్ కేంద్రాల వద్ద కావలసిన సదుపాయాలన్నీ సిద్ధం చేసి వైద్య సిబ్బందిని సచివాలయ సిబ్బందితో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. డివిజన్ పరిధిలోని నదీ పరివాహక ప్రాంతాలను వాగులను ఆత్మకూరు ఆర్డీవో బి.పావని డిఎస్పీకే వేణుగోపాల్ పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ ఉన్నారు. ఇప్పటికే డివిజన్ పరిధిలో వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి అవసరమైన సహాయక చర్యలు చేయమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్థానిక అధికారులకు ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి నెల్లూరు పాలెం వద్ద ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాన్ని ఆర్డీవో పావని పరిశీలించారు. అలాగే ఇక్కడ ఉన్న ఎస్టీ కాలనీ ఇళ్ల పరిస్థితిని కూడా పరిశీలించారు. తుఫాన్ ప్రభావంతో డివిజన్ పరిధిలో చేపడుతున్న సహాయక చర్యలపై ఆత్మకూరు ఆర్డీవో బి.పావని మాట్లాడుతూ.. ఆత్మకూరు డివిజన్ పరిధిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని గ్రామీణ ప్రాంతాలలో వర్ష ప్రభావంతో ప్రజలు ఇబ్బంది పడకుండా ఇప్పటికే గ్రామాలలో బియ్యము ఇతర సరుకులను అందుబాటులో ఉంచి ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంతోపాటు డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో కాల్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో కూడా రెవెన్యూ మరియు పోలీస్ సహకారంతో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని సహాయ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తుఫాన్ ప్రభావంతో ఇబ్బంది పడే ఆత్మకూరు అనంతసాగరం సంగం మండలాలలోని గిరిజన కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు పావని తెలిపారు.

# నక్ష పై అధికారులతో కమిషనర్ సమీక్ష



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో పట్టణ ప్రణాళిక విభాగం, రెవిన్యూ అధికారులతో నక్ష ప్రాజెక్టుపై సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నక్ష సర్వే ప్రాజెక్టు నిర్వహణలో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే ఫీల్డ్ సర్వే టీంలను పర్యవేక్షించేందుకు డివిజన్ల వారీగా టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారుల బృందాన్ని కేటాయించినట్లు తెలిపారు. ఫీల్డ్ సర్వే టీంల ద్వారా ప్రతిరోజు వార్డు పరిధిలో ప్రభుత్వ/ ప్రైవేటు 30 భవనాలకు గ్రౌండ్ ట్రూతింగ్ సర్వే నిర్వహించి ఆన్లైన్లో వెక్టరైజేషన్ పనులను పూర్తిచేసేలా పర్యవేక్షించాలని సూచించారు. నక్ష ప్రోగ్రాం నిర్వహణకు క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే పనులను పూర్తిస్థాయిలో పర్యవేక్షించి, దైనందిన పురోగతి నివేదికలను ప్రతిరోజు డిప్యూటీ సిటీ ప్లానర్‌కు, తద్వార డైరెక్టర్ మున్సిపల్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, వడ్డేశ్వరం వారికి రిపోర్ట్స్ సమర్పించాలని కమిషనర్ ఆదేశించారు. సమావేశంలో నెల్లూరు నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సిటీ ప్లానర్ హిమబిందు, డిప్యూటీ సిటీ ప్లానర్ రఘునాథరావు, టిపిఓలు, సర్వేయర్ కామేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ అధికారులు, నక్ష బృందం వార్డు ప్లానింగ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ స్థానిక వెంకటేశ్వరపురం ప్రాంతంలోని నదీ పరివాహక లోతట్టు ప్రాంతాలలో బుధవారం పర్యటించారు. నిన్న కురిసిన భారీ వర్షాలకు ఇళ్లల్లోకి నీళ్లు చేరిన ముంపు ప్రాంతాలలో కమిషనర్ పర్యటించి మోటార్ల సహాయంతో నీటిని తోడివేసే పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. స్థానికంగా ఉన్న ప్రజలకు నాణ్యమైన తాగునీరు, ఆహారం అందించేలా చర్యలు తీసుకున్నారు. వరద ప్రాంతాలకు గురైన ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించి అన్ని వసతులు కల్పిస్తున్నామని కమిషనర్ తెలియజేశారు. డివిజన్ వ్యాప్తంగా డ్రైనేజీ కాలువల పూడికతీత పనులను చేపట్టి వరద నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గోపాష్టమ సందర్భంగా గోపూజ కార్యక్రమం

- బ్రెజిల్ దేశంలో నెల్లూరు ఆవు ఖరీదు 40 కోట్లు



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** గోపాష్టమి పురస్కరించుకొని విహెచ్పి పిలుపుమేరకు గోపూజ కార్యక్రమం జరిగింది. నెల్లూరు మూలపేట శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం వద్దనున్న గోశాలలో గోపూజ నిర్వహించారు. ప్రాంత గోసంరక్షణసహా ప్రమోద్ పి శశి కుమార్ మాట్లాడుతూ గోపూజ విశిష్టతను వివరించారు. శశి నెల్లూరు జాతికి చెందిన ఆవు ఈ సంవత్సరం బ్రెజిల్ దేశంలో 40 కోట్ల విలువచేసే సంతతిగా నిలిచింది. యొక్క ప్రాముఖ్యతను విదేశాలలో అందరూ గుర్తిస్తున్నారు. మన దేశంలో కూడా భగవత్ స్వరూపమైన ఆవును భావితరాలు అవసరాలకు ఉపయోగపడేలా గో సంరక్షణ చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్నికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి నేతలు అప్పలం శ్రీధర్, ఏవిఆర్ మోహన్ రావు, ఏవి రాజేంద్రప్రసాద్, చినరామ్ ప్రజాపతి, నున్న సురేష్ బాబు, గోవిందు అన్నపూర్ణమ్మ, బిజెపి నేతలు మిడతల రమేష్. గంధవల్ల దసరద రామయ్య, కందుకూరు శివకుమార్, చిత్తాపూర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా తనిఖీలు : ఎంపీడీఓ



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని వేములచేడు, అనంతమడుగు, లింగసముద్రం, పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి సచివాలయలను ఎంపీడీవో రాంమోహన్‌రెడ్డి, బుధవారం అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహించారు. అందులో భాగంగా సిటిజన్ ఈకేవైసీ సర్వే పీజీ ఆర్ఎస్ ఎంతవరకు సమర్ధవంతంగా చేశారు అన్న విషయంపై సచివాలయ సిబ్బంది ద్వారా తెలుసుకొని త్వరగా పూర్తి చేయాలని తెలియజేస్తూ సచివాలయ సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.